



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 24-04-2024 సంపుటి : 06 సంచిక : 224 పేజీలు : 8 వెల : రూ 3-00


## మతం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ భావించింది: ప్రధాని మోదీ




జైపూర్ ఏప్రిల్ 23 ( విభారె) : రాజస్థాన్‌లోని టోంక్ సవాయి మాదోపూర్‌లో ఇవాళ ప్రధాని మోదీ బహిరంగ సభలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో.. ప్రత్యేకఓటు బ్యాంకు కోసం ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని ఆ పార్టీ ప్రయత్నించిందని, దళితులు.. వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లను ఆ పార్టీ బ్రేక్ చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. రాజ్యాంగం దీనికి పూర్తిగా వ్యతిరేకంగా ఉందన్నారు. కేవలం మతం ఆధారంగానే కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లను ఇచ్చిందన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు దక్కాల్సిన హక్కులను ముస్లింలకు ఇచ్చినట్లు ఆయన ఆరోపించారు. 2004లో కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఏర్పడిన తర్వాత.. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తగ్గించాలని భావించిందన్నారు. ఆ రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని ప్రయత్నించినట్లు చెప్పారు. ఏపీలో నాలుగు సార్లు ముస్లిం రిజర్వేషన్లను అమలు చేయాలని అప్పటి ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. కానీ చట్టపరమైన చిక్కుల వల్ల అది సాధ్యం కాలేదన్నారు.మోదీ మీకో గ్యారెంటీ ఇస్తున్నారని, దళితులు.. వెనుకబడిన తరగతులు, గిరిజనులకు చెందిన రిజర్వేషన్లను తీసివేయమని, మతం ఆధారంగా ఆ రిజర్వేషన్లను విభజించబోము అని ప్రధాని మోదీ తెలిపారు. తనకు రాజ్యాంగం అర్థం అవుతుందని, రాజ్యాంగ రక్షణకు తాను కట్టుబడి ఉన్నానని, బాబా సాహెబ్ అంబేద్కర్‌ను తాను ఆరాధిస్తానని ప్రధాని తెలిపారు.


## నారా కౌరవ సైన్యానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధం: సీఎం జగన్

విజయనగరం ఏప్రిల్ 23 ( విభారె) టీడీపీ అధినేత చంద్రబాబు వెనక బీజేపీ, కాంగ్రెస్ ఉన్నాయన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఒకరు ప్రత్యక్షంగా మరొకరు పరోక్షంగా మద్దతిస్తున్నాయని విమర్శించారు.ఒక్క జగన్ మీదకు బాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ ఎగబడుతున్నారని మండిపడ్డారు. ఇంత మంది తోడేళ్లు ఏకమై తన మీద యుద్ధానికి వస్తున్నారని తెలిపారు. పెత్తందార్లకు, నారా కౌరవ సైన్యానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.ప్రజలకు మంచి చేసిన జగన్‌పై తోడేళ్ల దాడిసీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర 21వ రోజు మంగళవారం విశాఖపట్నం, విజయనగరం జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా చెల్లూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష కూటమిపై నిప్పులు చెరిగారు. ప్రజలను మోసాలతో వంచించడమే చంద్రబాబు పని అంటూ ధ్వజమెత్తారు. ప్రజలకు మంచి చేసిన జగన్‌పై తోడేళు దాడికి దిగుతున్నాయని దుయ్యబట్టారు. మీ బిడ్డకు తోడుగా దేవుడి దయ, కోట్ల ప్రజల హృదయాలు ఉన్నాయన్నారు.ఎన్నికలప్పుడు కూటమి నమ్మించి మోసం చేస్తుందని మండిపడ్డారు సీఎం జగన్.




నమ్మించి మోసం చేసిన కూటమి నేతల్ని 420 అంటారని అన్నారు. చంద్రబాబు వెనక దత్తపుత్రుడు ఉన్నాడని అన్నారు. ఓవైపు జగన్ ఒక్కడే అయితే మరోవైపు తోడేళ్లు ఏకమయ్యాయని విమర్శించారు. మోసాల బాబుకు బుద్ధి చెప్పేందుకు మీరంతా సిద్ధమా?..చంద్రబాబుబు కూటమికి బుద్ధి చెప్పేందుకు మీరంతా సిద్ధమా? అంటూ చెల్లూరు సభకు హాజరైన జనవాహినిని ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగించారు.

## ఐదేళ్లలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయి: చంద్రబాబు



అమరావతిఏప్రిల్ 23 ( విభారె) : అప్పు చేసి పప్పుకూడు పెట్టేవాడు కావాలా? మంచి చేసే వాడు కావాలా? అని మహిళలలను టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. సంపాదించి సంక్షేమ కార్యక్రమాలతో మీ ఆదాయాన్ని పెంచే పార్టీ కావాలా? అని అడిగారు. బొండపల్లిలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి మాట్లాడారు. ఎన్నికలు రాగానే మోసగాళ్లు వస్తారని, రకరకాల మాటలు చెబుతారని విమర్శలు గుప్పించారు. చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా అప్పు కింద ఇచ్చే వ్యక్తి జగన్ అని, ఆడబిడ్డలకు పుట్టినిల్లు తెలుగు దేశం పార్టీ అని, డ్వాక్రా సంఘాలకు ఆర్థిక సాయం చేశామని, తాము వడ్డీ లేని రుణాలు ఇప్పించామని, తాము ఇచ్చిన వడ్డీ లేని రుణాలు ఇవాళ ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని, కొంత మంది గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో తెలియడం లేదని, ఐదేళ్లలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయని, మహిళల అదృశ్యమైన కేసులు కూడా పెరిగాయని, మహిళలకు న్యాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు చెప్పారు.వైఎస్ఆర్‌సిపి పాలనలో తీవ్రంగా నష్టపోయిన మహిళలు చంద్రబాబు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్‌సిపికి చెందిన నేత తన భూమిని లాక్కున్నారని ఓ మహిళ కన్నీంటిపర్యంతమయ్యారు. రికార్డులు తారుమారు చేసి భూమి కబ్జా చేశారని ఓ మహిళ గోడు వెల్లబోసుకుంది. తన తండ్రి పెన్షన్ తొలగించి ఇబ్బందులు పెడుతున్నారని ఓ యువతి ఆవేదన వ్యక్తం చేసింది. అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కారం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## కవితకు మరో 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ



హైదరాబాద్ ఏప్రిల్ 23 ( విభారె) :: ఢిల్లీ మద్యం కేసులో ఎంఎల్‌సి కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగించారు. కవిత జ్యుడీషియల్ కస్టడీ మరో 14 రోజుల పాటు పొడిగించారు. మే 7 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఇదే ఢిల్లీ మద్యం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ కూడా మే 7వరకు పొడిగించింది. ఇడి కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ రెవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఇడి తరపున న్యాయవాది జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని ఇడి తరుపు న్యాయవాది జోయబ్ పేర్కొన్నారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని ఇడి తరుపు న్యాయవాది వివరించారు. సెక్షన్ 19 అనుగుణంగానే కవిత అరెస్టు జరిగిందని వెల్లడించారు.ఏప్రిల్ 11న కవితను సిబిఐ తీహార్ జైలు నుంచి అరెస్ట్ చేసింది. కోర్టు అనుమతితో మూడు రోజుల కస్టడీ తీసుకుని విచారించింది. ఆ తర్వాత కోర్టులో ప్రవేశపెట్టగా.. తొమ్మిది రోజుల పాటు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను మళ్లీ తీహార్ జైలుకు తరలించారు.

## 39 మంది అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 23-నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 5వ రోజైన మంగళవారం నాడు పార్లమెంట్ నియోజకవర్గానికి నలుగురు అభ్యర్థులు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 35 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సంబంధిత పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థుల వివరాలు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈ క్రింద విధంగా ఉన్నాయి. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం1)రెడ్డి పోగు విజయభాస్కర్, స్వతంత్ర అభ్యర్థి 2) ఉప్పు సుబ్బరాయుడు చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ3) బి వెంకటేశ్వర్లు, స్వతంత్ర అభ్యర్థి4) జె. లక్ష్మి నరసింహా యాదవ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి. ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం. 1) వరికుటి హన్నమ్మ, బహుజన సమాజ్ పార్టీ2) మరియదాస్, ఇండిపెండెంట్ అభ్యర్థి3) బి. హుస్సేన్ భాష, కాంగ్రెస్ పార్టీ (2 సెట్లు)4) ఎం చెన్నయ్య, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ5) కే చంద్రశేఖర్ రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థి6) టి.ఎ. నరసింహారావు, స్వతంత్ర అభ్యర్థి. శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం1) పెద్దిరెడ్డి గంగాధర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి2) మునగాల నాగ మల్లికార్జునరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి3) శిల్పా చక్రపాణి రెడ్డి, వైఎస్ఆర్సిపి4) సయ్యద్ మహమ్మద్ సికిందర్ భాష, జై భారత్ నేషనల్ పార్టీ5) పి ఇలియాస్, స్వతంత్ర అభ్యర్థి6)అజర్ సయ్యద్ ఇస్మాయిల్, కాంగ్రెస్ పార్టీ. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం1) బోరెల్లి వెంకట రాముడు, జై భారత్ నేషనల్ పార్టీ2) కాటం వెంకటరమణ, వైఎస్ఆర్సిపి3) చిమ్మె వెంకటరమణ, భారత చైతన్య యువజన పార్టీ4) షాబోలు లింకన్ రాజు, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం1) శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి2) ఐ.జె. వెంకటరమణ బహుజన సమాజ్ పార్టీ3) యాపరాళ్ల లక్ష్మీనరసమ్మ, తెలుగుదేశం పార్టీ4) సల్లా రమేష్, యుగ తులసి పార్టీ5) గోపవరం గోకుల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ6) షేక్ అబ్బాస్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్7) డి రామదాసు, స్వతంత్ర అభ్యర్థి8) డి రవికుమార్, స్వతంత్ర అభ్యర్థి9) షేక్ జాఫర్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్10) జి వెంకటరమణ, ప్రజా అధికార పార్టీ11) జి స్వాతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం1) కేడం సుబ్బరాయుడు, స్వతంత్ర అభ్యర్థి2) గోపాజి సుబ్బరాయుడు, స్వతంత్ర అభ్యర్థి3) గుడి చెంచుగల చెన్నయ్య, బహుజన సమాజ్ పార్టీ4) కాశిరెడ్డి రఘునాథరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి5) గోగుల సుగుణమ్మ, స్వతంత్ర అభ్యర్థి6) పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, స్వతంత్ర అభ్యర్థి. డోన్ అసెంబ్లీ నియోజకవర్గం1) ముత్యాల శివరామయ్య ఆచారి, స్వతంత్ర అభ్యర్థి2) టి బాలసుబ్బయ్య, భారత చైతన్య యువజన పార్టీ

## ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు

విశాఖపట్నం,విశాఖ పోలీసుల ఎదుట ఆరుగురు మావోయిస్టులు లొంగిపో యారు. చత్తీస్గడ్ డివిజనల్ కమిటీ సభ్యుడు ఖుర్రం మిథిలేష్, అదే రాష్ట్రానికి చెందిన కిస్తారం ఏరియా కమిటీ సభ్యులు వెట్టి భీమ పోలీసులకు లొంగిపోయారు. దండకారణ్య ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యురాలు వంజం రమే, వి.మద కం సుక్కి, దూది సోని, పార్యలు పోలీసుల ఎదుట లొంగి పోయారు .పోలీసులు ఎదుట లొంగిపోయిన ఆరుగురు మావోయిస్టులపై పలు నేరాలు నమోదు అయ్యాయని విశాఖ రేంజి డీఐజీ విశాల్ గున్ని పేర్కొన్నారు. వీరిని పట్టించిన వారికి లక్ష నుంచి అయిదు లక్షల రూపాయ ల వరకు రివార్డు ఉందని ఆయన వెల్లడిం చారు. చాలా కాలంగా పోలీసులకు వ్యతిరేకంగా మావోయిస్టులు చేపట్టిన అనేక విధ్వంసకర చర్యల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు.

## కూటమి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

గుడివాడ,గుడివాడ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్లరాము నామినేషన్ ర్యాలీలో పోలీసుల ఓవర్ యాక్షన్ ప్రదర్శించారు. బొమ్మరిల్లు సెంటర్ వద్ద వెనిగండ్లరాము ర్యాలీని అడ్డుకున్నారు. ర్యాలీ ముందుకు సాగకుండా బారికేడ్లు ఏర్పాటు చేసారు. ముందస్తు అనుమతి రూట్ మ్యాప్ ప్రకారం సాగుతున్న ర్యాలీ అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు,కూటమి నేతల మధ్య వాగ్వివాదంజరిగింది. పోలీసులు ర్యాలీ అడ్డుకోవడంపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సంపాదకీయం

బుధవారం 24-04-2024

## మారుతున్న తల్లిదండ్రుల ఆలోచనలు

దేశంలో ప్రభుత్వ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక సర్వీసులుగా పేరుగాంచిన సివిల్స్‌లో తెలుగు విద్యార్థుల హవా పెరుగుతున్నది. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లను ఎంపిక చేసే సివిల్స్ పరీక్షల్లో ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులే సింహ భాగం ఎంపికవుతున్న పరిస్థితిని తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు క్రమక్రమంగా మారుస్తున్నట్లు ఫలితాలు తేటతెల్లం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం సివిల్స్‌కు దక్షిణాది నుంచి ఎంపికయ్యే వారి శాతం పెరగడం గర్వకారణంగా చెప్పుకోవచ్చు. బుధవారం వెలువడిన సివిల్స్ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల నుంచి 60 మంది ఎంపిక కావడం మామూలు విషయం కాదు. దక్షిణాదితో పోలిస్తే ఈ సంఖ్య తక్కువే అయినా ప్రతి ఏడాది సివిల్స్ ఛేదిస్తున్న విద్యార్థుల శాతం పెరగడం ఆశావహ పరిణామంగా చెప్పవచ్చు. తాజా సివిల్స్ విజేతల్లో వంద లోపు ర్యాంకుల్లో నలుగురు తెలుగువారు ఉండడం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి 60 మంది దాకా ర్యాంకులు సాధించడంతో సివిల్స్ పట్ల దక్షిణాది ప్రాంతాల మొగ్గు పెరుగుతోందని చెప్పడానికి సూచికగా భావించవచ్చు. ఇప్పటిదాకా ఉత్తరాది రాష్ట్రాలదే సివిల్స్‌లో అగ్రస్థానం. ఇప్పటికీ అగ్రస్థానమే అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల నుంచి, కర్నాటక నుంచి సివిల్స్ విజేతలు రోజురోజుకూ పెరగడం తల్లిదండ్రులు, విద్యార్థుల ఆలోచనల్లో వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. ప్రతి ఏటా యుపిఎస్‌సి ద్వారా సివిల్స్‌లో పరీక్షలు దేశవ్యాప్తంగా జరుగుతాయి. ఈ దఫా వెయ్యి దాకా ఉన్న పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్షకు ఏడు లక్షల మంది వరకూ రాశారు. మూడు దశల వడపోతల ద్వారా ఈ పరీక్షను నిర్వహిస్తారు. ముందుగా ప్రిలిమ్స్ ఆ తర్వాత మెయిన్, చివరగా ఇంటర్వ్యూ నిర్వహించి మూడింటి మెరిట్ ఆధారంగా విజేతలను ప్రకటిస్తారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ పరీక్షల్లో ఎంపికైన వారు ప్రజాసేవల రంగంలో కలెక్టర్లుగా, ఎస్‌పిలుగా, విదేశీ సేవల్లో ఉన్నతాధికారులుగా ప్రజాక్షేత్రంలో పని చేస్తారు. అయితే ఈ పరీక్షల్లో విజేతలు ఎక్కువగా ఉత్తరాది నుంచే రావడం ఆనవాయితీగా మారింది. దీనికి గల కారణాలను విశ్లేషిస్తే భిన్న రకాల వాదనలు వినిపిస్తాయి. సివిల్స్‌లో ఎక్కువ మంది అధికారులున్న తొలి పది రాష్ట్రాల్లో ఉత్తరాది నుంచి ఎనిమిది రాష్ట్రాలు ఉంటే దక్షిణాది నుంచి కేవలం రెండు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయంటే ఇందులో సివిల్స్‌లో ఉత్తరాది పట్టు ఏమిటో చెప్పుతున్నది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు మాత్రమే తొలి పది స్థానాల్లో అడుగు భాగంలో దక్షిణాది నుంచి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి అత్యధికంగా 652 మంది సివిల్స్ విజేతలు ఉండగా, ఆ తర్వాత 439తో మధ్యప్రదేశ్, 415తో మహారాష్ట్ర, 378తో పశ్చిమ బెంగాల్, 376తో తమిళనాడు, 342తో బీహార్, 313తో గుజరాత్, రాజస్థాన్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మిజోరాం లాంటి కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 316 మంది ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లుగా ఎంపికై దేశవిదేశాల్లో సేవలందిస్తున్నారు. తొలి పది స్థానాల్లో ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు చోటు దక్కలేదంటే ఈ పరీక్షలంటే మనకు అంతగా ఆసక్తి లేదని చెప్పుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని మాధోపట్టి అనే గ్రామం నుంచి 51 మంది ఇప్పటి దాకా సివిల్స్‌లో ఎంపిక కావడంతో ఆ గ్రామం ఐఎఎస్, ఐపిఎస్‌ల ఫ్యాక్టరీగా చెబుతున్నారు. ఉత్తరాదిలోని తొమ్మిది రాష్ట్రాలు, దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలతో పోలిస్తే ఇప్పటివరకు సివిల్స్‌లో 80 శాతం మంది విజేతలు ఉత్తరాది నుంచే వస్తున్నారు. సివిల్స్‌కు ఎంపికై జీవితంలో స్థిరపడడం సుదీర్ఘ ప్రక్రియగా దక్షిణాది ప్రాంతాల వారు భావించడం మూలంగానే సివిల్స్ నుంచి ఎక్కువ మంది ఎంపిక కావడం లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. ఉత్తరాదికంటే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రైవేటు రంగంలో అత్యధిక వేతనాలు లభించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండడం కూడా సివిల్స్ పట్ల తెలుగు వారి అనాసక్తికి మరో ముఖ్యకారణంగా చెబుతున్నారు. దీనికి తోడు ఈ పరీక్ష తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లోనే నిర్వహించడంతో జనాభా ఎక్కువ ఉన్న ఉత్తరాది విద్యార్థులకు హిందీ భాష కూడా ఎక్కువ మంది సివిల్స్‌ను జయించడానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. డిగ్రీ పూర్తి కాగానే త్వరగా ఉద్యోగం చూసుకుని, పెళ్ళి చేసుకుని తమ పిల్లలు సెటిల్ కావాలని తెలుగు రాష్ట్రాల తల్లిదండ్రులు భావిస్తున్నారు. అదే సివిల్స్‌లో విజేతలు కావాలంటే మూడు నుంచి నాలుగేళ్లు ఇంకా కాదంటే ఐదేళ్ళ వరకు కష్టపడితే తప్ప విజేతలు కాని పరిస్థితి ఉండడంతో దక్షిణాది వారు సివిల్స్‌లో వెనుకబడిపోతున్నారు.

# పొత్తు ధర్మం పాటించకపోతే ఎన్డీయే అభ్యర్థి కే నష్టం

**బైటిపేట లో బిజెపి ఇంటింటా ప్రచారం**
**బిజెపి నంద్యాల పార్లమెంట్ కోఆర్డినేటర్ అభిరుచి మదు**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 23-.పొత్తు ధర్మాన్ని ఎన్డీయే అభ్యర్థి పాటించకపోవడం తో బిజెపి నాయకులు,కార్యకర్తలు సంచలన నిర్ణయాలు తీసుకోనున్నారు.ఎన్డీయే కు మద్దతు ఇవ్వకుండా నోటాకు వేసేందుకు కూడా వెనుకాడడం లేదు.నంద్యాల ఫలితాలు తారుమారు చేసేలా వినూత్న ఫలితాలు వచ్చే విధంగా బిజెపి శ్రేణులు సిద్దం అవుతున్నారు..ఈ నేపథ్యంలోనే నంద్యాల ఎన్డీయే అభ్యర్థి నేటివరకు బిజెపి పార్టీ కార్యాలయానికి వచ్చి మద్దతు తెలపాలని నేటివరకు కోరిన దాఖలాలు కనిపించడం లేదు.బిజెపి పార్టీ కార్యాలయానికి వచ్చి మద్దతు కోరితే మైనార్టీ ఓట్లు పడవని బిజెపి పార్టీని చిన్న చూపుచూస్తున్నారు.ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరినీ అభ్యర్థించే సమయంలో జాతీయ పార్టీ నీ విస్మరించడం తగదని మేధావులు పేర్కొంటున్నారు.నంద్యాల నియోజక వర్గంలో బిజెపి సభ్యత్వం 27 వేలు వున్నాయి.అనుబంధ సంస్థలు విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్,అర్ ఎస్ ఎస్ తో పాటు మరిన్ని సంస్థలు కలిపి 18 వేలు మొత్తం 45 వేల సభ్యత్వం కలిగిన జాతీయ పార్టీ నీ విస్మరిస్తున్నారు..నంద్యాల పార్లమెంటు పరిధిలోని ఆళ్లగడ్డ, పాణ్యం,బనగానపల్లి,శ్రీ శైలం,డోన్ ప్రాంతాల్లో ఎన్డీయే అభ్యర్థులు బిజెపి నాయకులను,కార్యకర్తలను ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు.నంద్యాల ఎన్డీయే అభ్యర్థి ఎన్.ఎం.డి ఫరూక్ మాత్రం బిజెపి తో కలిస్తే మైనార్టీ ఓట్లు పడవనే భ్రమలో వున్నారని అన్నారు.ఎన్డీయే అభ్యార్టీ



బిజెపి పార్టీ కార్యాలయానికి వచ్చి మద్దతు అడిగితే ప్రచారాలకు సిద్దం అని పేర్కొన్నారు.బిజెపి తో ఎన్డీయే అభ్యర్థి కలుపుకోకపోతే బిజెపి నాయకులు,కార్యకర్తలు నోటా పై దృష్టి పెట్టీ వినూత్న ఫలితాలు చూస్తారని అన్నారు.గతంలో విజయవాడలో బొండా ఉమ కేవలం అయిదు ఓట్ల తో ఓడిపోయిన విషయం గుర్తుచేశారు.2019 ఎన్నికల్లో 42 నియోజకవర్గాల్లో కేవలం 5 వేలా ఓట్ల లోపు ఓడిపోయామని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగసభలో చెప్పిన విషయాన్ని అభిరుచి మదు గుర్తుచేశారు.నంద్యాల ఎన్డీయే అభ్యర్థి జాతీయ పార్టీ నీ కలుపుకొకపోతే భారీ నష్టం తప్పదని మేధావులు పేర్కొంటున్నారు.ప్రచార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శులు ఉపేంద్రనాథ్ రెడ్డి,చల్లా మదు,బలరాం, నిమ్మకాయల సుధాకర్,స్వాతి,రామకృష్ణా రెడ్డి,మద్దిలేటి,మైనార్టీ నాయకురాలు హసీనా,చింతల పల్లి వాసు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటా

## నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 23– టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని బైరెడ్డి శబరి పేర్కొన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గడివేముల మండలం దుర్వేసి గ్రామంలో ఎన్నికల ప్రచారం ముగించుకొని ఇంటికి వెళుతున్న దళిత టీడీపీ నాయకులు పెరుమాళ్ళ చంద్రశేఖర్ పై అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పి సాయికుమార్ రెడ్డి దాడి చేసి తీవ్రంగా కొట్టడం అన్యాయం అని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ . బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతున్న పెరుమాళ్ళ చంద్రశేఖర్ ను బైరెడ్డి శబరి పరమార్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందన్నారు. కరోనా సమయంలో మాస్క్ లు అడిగినందుకు దళిత డాక్టర్ నువైసీపీ ప్రభుత్వం వేధించి కొట్టిచంపారని, వైసీపీ ఎంఎల్ సి అక్రమాలు బయటపెడతాడన్న భయంతో దళిత కారు డ్రైవర్ ను చంపి ఇంటికి శవాన్ని డోర్ డెలివరీ చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జగన్ ప్రభుత్వం అక్రమాలు ప్రశ్నించిన దళిత యువకుడిని పోలీస్ స్టేషన్ లోనే చిత్రహింసలు పెట్టి శిరోముండనంచేసినచరిత్రజగన్‌ప్రభుత్వానికేదక్కుతుం దన్నారు.వెంటనే దళిత చంద్రశేఖర్ పై దాడి చేసిన సాయికుమార్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని గడివేముల ఎస్ ఐ ని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ . బైరెడ్డి శబరి డిమాండ్ చేశారు. టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు.

# రెండోసారి అధికారంలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 23–వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సమక్షంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నవంబర్ వైసిపి నాయకులు మల్లికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,మిద్దె శివరాం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, అడ్వకేట్ రామచంద్రారెడ్డి, నెరవాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...రాబోయేది జగనన్న రాజ్యం.. రాబోయేది రాజన్న రాజ్యం అని రెండవసారి ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో సీఎంగా జగన్మోహన్ రెడ్డి పదవిని అధిష్టించబోతున్నారని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో , పూర్తి విశ్వాసంతో నంద్యాలలో మరోసారి వైఎస్ఆర్ పార్టీ ఎగరవేస్తానని అందులో ఎటువంటి సందేహం లేదని ధీమా వ్యక్తం చేశారు. నంద్యాల నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదంతో అలాగే వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరి ఆశీర్వాదంతో నంద్యాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# సంక్షేమ పాలనకు 'మరో మారు' పట్టం కట్టండి..



తుగ్గలి: ఏప్రిల్ 24. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సంక్షేమ సామ్రాట్ జగనన్న పాలనకు మరో మారు పట్టం కట్టాలని పత్తికొండ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి వారు రెండవ రోజు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కులాలకు మతాలకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా కేవలం ప్రజల అర్హతని ప్రామాణికంగా తీసుకొని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని కొనియాడారు. అలాంటి సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి అందరూ ఆశీర్వదించాలన్నారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ జిట్టా నగేష్ యాదవ్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ రాచపాటి హనుమంతు, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుంతాదేవి, ఆ పార్టీ నాయకులు గుంతరఘు, అద్దంకి ఎర్ర నాగప్ప, సోమశేఖర్ రెడ్డి, పక్కీరప్ప, తేరప్ప, దివాకర్, సుధాకర్, హనుమన్న, సుంకప్ప, ఆంజనేయులు, నాగరాజుతో పాటు మండలంలోని పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమిలో గాజు గ్లాసు టెన్షన్

నెల్లూరు, ఏప్రిల్ 23 ఏపీలో కూటమి పక్షాలకు షాక్. ఆ మూడు పార్టీల మధ్య ఓట్ల బదలాయింపు సక్రమంగా జరిగే ఛాన్స్ కనిపించడం లేదు. గాజు గ్లాస్ గుర్తు విషయంలో జరుగుతున్న పరిణామాలే ఇందుకు కారణం. అసలు ఆ మూడు పార్టీల మధ్య పొత్తు కుదురుతుందని ఊహించలేదు. ఒకవేళ కుదిరినా సీట్ల సర్దుబాటు సక్రమంగా జరుగుతుందని ఆశించలేదు. కానీ వాటన్నింటిని అధిగమించి ఆ మూడు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయి. సీట్లు సర్దుబాటు చేసుకున్నాయి. అయితే ఓట్ల బదలాయింపు విషయానికి వచ్చేసరికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. జనసేన గాజు గ్లాస్ గుర్తు.. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో సైతం బరిలో ఉంటుంది. జనసేన పోటీచేయని చోట సైతం ఇండిపెండెంట్ లకు ఆ గుర్తు వెళ్తుంది.గత ఎన్నికల్లో జనసేన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసింది. కానీ ఒక్కచోట మాత్రమే విజయం సాధించింది

# నంద్యాలకు నీటి ఎద్దడి నివారణకు చర్యలు: మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 23– వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నంద్యాల పట్టణానికి నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్టేట్ ఇంజనీరింగ్ ఛీఫ్ ఆనందరావు ఎస్ ఈ. శ్రీనాథ్ రెడ్డి. చంద్రమోహన్. మున్సిపల్ అధి కారులతో కలిసి వెలుగోడు రిజర్వాయర్ వద్ద అమృత హస్తం పథకం కింద పనులను పరిశీలించారు . వారు మాట్లాడుతూ ఒక మోటర్ ద్వారా నీటిని పైప్ లైన్ ద్వారా సరఫరా చేసేందుకు ట్రైల్ రన్ త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. వెలుగోడు రిజర్వాయర్ నుంచి పట్టణానికి పైప్ లైన్ ద్వారా నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం దంప్ యార్డునుకంపోస్ట్ యార్డ్‌ని





సీవేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ మరియు ఘన వ్యర్థాల నిర్వహణ పథకం కింద చేపట్టిన వ్యర్థాల పునరుద్ధరణ పనులను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈలు జయబారత్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి. మదు కుమార్. తదితరులు ఉన్నారు.


# రాజానగరంలో హోరాహోరీ..

కాకినాడ, ఏప్రిల్ 23 ) రాజానగరం నియోజకవర్గంలో అసెంబ్లీ ఫైట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా మారింది. ప్రత్యర్థులుగా తలపడుతున్న ఇద్దరికి ఒకరి శక్తి ఇంటో ఇంకొకరి బాగా తెలియడం... ఇద్దరి సామాజిక నేపథ్యాలు ఒక్కటే కావడంతో విజయంపై ఎవరికి వారే ధీమాగా కనిపిస్తున్నారు.సాధారణంగా గోదావరి ఎంత ప్రశాంతంగా ఉంటుందో.. అక్కడి రాజకీయం అంతే ఆసక్తికరంగా ఉంటుంది. కానీ, ఎన్నికల సమయంలోనే ఇక్కడి రాజకీయం ఉగ్ర గోదావరిలా మారిపోతుంటుంది. తీవ్రస్థాయి రాజకీయ యుద్ధంతో నేతలు ప్రత్యర్థులపై విరుచుకుపడటం గోదావరి జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఇందుకు రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం చక్కని ఉదాహరణ. ఈ ఎన్నికల్లో అధికార వైసీపీ, జనసేన మధ్య ఎన్నికల యుద్ధం పరాకాష్టకు చేరుకుందిముఖ్యంగా జనసేన ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాజానగరం ఒకటి. జనసేనాని పవన్ ప్రకటించిన తొలి రెండు సీట్లలో రాజానగరం ఒకటి అంటే ఆ పార్టీకి రాజానగరం ఎంతటి ప్రాధాన్యమో వేరేగా చెప్పాల్సిన పనిలేదు. దీనికి కారణం కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటమే కాకుండా, ఆ పార్టీ తరఫున పోటీ చేస్తున్న బత్తుల బలరామకృష్ణ కూడా మరో కారణం. గోదావరి జిల్లాల్లో గట్టి పట్టున్న జక్కంపూడి కుటుంబాన్ని సవాల్ చేస్తున్న బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని కంకణం కట్టుకున్నారు జనసేనాని పవన్‌కల్యాణ్.వాస్తవానికి జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ? మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు అనుచరుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. బత్తుల బలరామకృష్ణ గతంలో వైసీపీలో పనిచేశారు. ఆ పార్టీ తరఫున జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశారు. కానీ, ఎమ్మెల్యే జక్కంపూడి రాజాతో విభేదించి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. జనసేనలో చేరి? ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగంలో నిలిచి జక్కంపూడి కుటుంబానికి సవాల్ విసురుతున్నారు. ఆర్థికంగా బలమైన నేత కావడం, క్షేత్రస్థాయిలో పనిచేసి ఉండటం వల్ల బలరామకృష్ణ నియోజకవర్గంలో గట్టి ప్రభావం చూపిస్తున్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరినప్పటి నుంచి రాజానగరం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు బలరామకృష్ణ.. క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పార్టీ కార్యక్రమాలతోపాటు నియోజకవర్గ సమస్యలపై పోరాడుతూ అందరికీ దగ్గరయ్యారు. గత మూడేళ్లుగా జనసేన క్యాడర్‌కు అందుబాటులో ఉంటూ? పార్టీని బలోపేతం చేయడంతో జనసేనాని పవన్ దృష్టిని ఆకర్షించారు బలరామకృష్ణ. అందుకే రాష్ట్రంలో జనసేన పోటీ చేయబోయే నియోజకవర్గాల్లో తొలిసారి రాజానగరం పేరునే ప్రకటించారు పవన్.ఇక ఎమ్మెల్యే రాజాపై రాజీలేని పోరాటం చేయడం ద్వారా క్యాడర్‌లో ఆత్మస్థైర్యం నింపారు. తన సొంత ప్రయోజనాల కోసం మాత్రమే ఎమ్మెల్యే పని చేస్తున్నారని ఆరోపిస్తున్న బలరామకృష్ణ? గతంలో తాను ఆ పార్టీలో ఉండగా, కనీసం తన స్వగ్రామంలో మంచినీటి పథకం కూడా నిర్మించలేకపోయానని నిస్సహాయత వ్యక్తం చేశారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను వైసీపీని వీడి.. జనసేనలో చేరానని.. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గ ప్రధాన సమస్యలు పరిష్కరిస్తానని హామీనిస్తున్నారు బత్తుల బలరామకృష్ణ.పొత్తుల్లో భాగంగా రాజానగరం? జనసేనకు దక్కుతుందా? అనే మీమాంస తొలుత ఉండేది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి సైతం రాజానగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీకి ఎంతగానో ప్రయత్నించారు. కానీ, జనసేనాని పవన్ చాయిస్‌గా తొలుత రాజానగరాన్ని కోరడంతో టీడీపీ కాదనలేకపోయింది. అంతేకాకుండా? టీడీపీ అధినేత చంద్రబాబు కష్టాల్లో ఉండగా, ఆపన్నహస్తం అందించిన జనసేనాని కోరికను మన్నించి రాజానగరంలో జనసేనను గెలిపించే బాధ్యతను తీసుకున్నారు టీడీపీ నేత బొడ్డు వెంకటరమణ చౌదరి. పొత్తు ధర్మం కింద టీడీపీ కూడా సహకరిస్తుండటంతో ప్రచారంతోపాటు ఎన్నికల వ్యూహంలో దూసుకుపోతున్నారు జనసేన అభ్యర్థి బలరామకృష్ణ.ఇక తల్లిదండ్రుల రాజకీయ వారసత్వంతో గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన జక్కంపూడి రాజా ఈ ఎన్నికల్లో తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నారు. 2009లో రాజానగరం నియోజకవర్గం ఏర్పడగా, 2009, 2014 ఎన్నికల్లో టీడీపీ గెలిచింది. ఇక 2014లో జక్కంపూడి రాజా తల్లి విజయలక్ష్మి పోటీ చేసి ఓడిపోగా, 2019 ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసి ఘన విజయం సాధించారు రాజా. గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినా, సొంత మనుషులు దూరం కావడం, వారే ప్రత్యర్థులుగా ఇప్పుడు పోటీలో ఉండటంతో రాజకీయం ఆసక్తికరంగా మారింది.సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే రాజా? కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఐతే పార్టీలో ఎంపీ మార్గాని భరత్‌తో విభేదాలు, స్థానిక క్యాడర్‌తో సమన్వయ లేమి, గంజాయి, బ్లేడ్ బ్యాచులకు నియోజకవర్గం అడ్డాగా మారిపోయిందనే విమర్శలతో ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొంటున్నారు ఎమ్మెల్యే. ఐతే గడపగడపకు కార్యక్రమం విజయవంతం చేయడంలో నూటికి నూరు మార్కులు పొందారు ఎమ్మెల్యే. దీంతో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని సీఎం జగన్ వద్ద మార్కులు కొట్టేశారు ఎమ్మెల్యే.మొత్తానికి రాజానగరం నియోజకవర్గంలో అసెంబ్లీ ఫైట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా మారింది. ప్రత్యర్థులుగా తలపడుతున్న ఇద్దరికి ఒకరి శక్తి ఏంటో ఇంకొకరి బాగా తెలియడం.. ఇద్దరి సామాజిక నేపథ్యాలు ఒక్కటే కావడంతో విజయంపై ఎవరికి వారే ధీమాగా కనిపిస్తున్నారు. ఐతే నియోజకవర్గంలో కాపు ఓట్లకు సమానంగా కమ్మ సామాజికవర్గం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తుంటుంది. గత ఎన్నికల్లో మినహా, మిగిలిన రెండుసార్లు టీడీపీ విజయం సాధించడం, ఇప్పుడు టీడీపీ–జనసేన ఏకతాటిపై పనిచేయడం వల్ల కూటమి అభ్యర్థికి అడ్వాంటేజ్‌గా భావిస్తున్నారు. కానీ, ఐదేళ్లుగా తాను చేసిన సేవలే గెలిపిస్తాయన్న ధీమాతో ఎమ్మెల్యే కూడా విజయంపై గట్టినమ్మకంతో ఉన్నారు. మరి ఈ ఇద్దరిలో ఎవరిది పైచేయి అవుతుందో..? ఓటర్లు ఎవరిని ఆదరిస్తారో వేచిచూడాలి.

# టీడీపీకి రెబల్స్ షాక్...

విజయవాడ, ఏప్రిల్ 23 ఏపీలో సార్వత్రిక ఎన్నికల వేళ టీడీపీకి వరుసగా షాక్ ల మీద షాక్ లు తగులు తున్నాయి. టీడీపీ తరఫున టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో భారీ జనసందోహం మధ్య టీడీపీ రెబల్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు డాక్టర్ సునీల్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. మడకశిర పట్టణంలో భారీ సంఖ్యలో ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. తొలి విడత జాబితాలో మడకశిర నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా సునీల్ కుమార్ పేరును అధిష్టానం ప్రకటించింది. సునీల్ కుమార్ ను తప్పించి ఎంస్ రాజుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు టికెట్ కేటాయించారు. బీఫారంసైతం ఇచ్చారు.ఎంఎస్ రాజును అభ్యర్థిగా ప్రకటించడంతో సునీల్ కుమార్ అనుచరులు ఆందోళనకు దిగారు. టీడీపీ జెండాలను కాళ్లకింద వేసి తొక్కుతూ చెప్పులతో కొడుతూ నిరసన తెలిపారు. నమ్మించి మోసం చేసిన మోసకారులు చంద్రబాబు, లోకేశ్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబా బు, లోకేశ్ ఫ్లెక్సీలను తగలబె ట్టారు. ఎంఎస్ రాజుగోబ్యాక్.. గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. నాన్ లోకల్ ఎంఎస్ రాజువద్దు.. లోకల్ సునీల్ ముద్దు అంటూ నినాదా లతో మడకశిర పట్టణం హోరె త్తింది. టీడీపీ రెబల్ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ నామినేషన్ కు భారీగా టీడీపీ అసమ్మతి శ్రేణు లు, ప్రజలు హాజరయ్యారు. ఏలూరు జిల్లాలో నూ టీడీపీని రెబల్ అభ్యర్థుల బెడద వేదిస్తోం ది. పోలవరం అసెంబ్లీ నియోజ కవర్గంలో కూటమికి రెబల్ అభ్యర్థిగా టీడీపీ నేత మొడియం సూర్య చంద్రరావు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమా నికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు

# గంట శ్రీనివాసరావు మార్క్ షాక్..



విశాఖపట్నం, ఏప్రిల్ 23 ఈ ఎన్నికల్లో ప్రత్యేకమైన నేతల్లో గంటా శ్రీనివాసరావు ఒకరు. ఆయన ఏ స్థాయిలో లాబీయింగ్ చేసి భీమిలి సీటును పొందారో అందరికీ తెలిసిన విషయమే. ఎప్పటికప్పుడు సీట్లు మార్చే గంటా శ్రీనివాసరావుకు ఈసారి టిక్కెట్ దొరకదని అందరూ భావించారు. చేస్తే చీపురుపల్లి నుంచి చెయ్.. లేకుంటే టిక్కెట్ లేదని చంద్రబాబు తేల్చినట్లు వార్తలు వచ్చాయి. ఒకానొక దశలో గంటా వైసీపీలో చేరతారని కూడా ప్రచారం సాగింది. కానీ చివరి నిమిషంలో తాను ఆశించి, ఇష్టపడిన భీమిలి సీటును గంటా శ్రీనివాసరావు దక్కించుకున్నారు.అంతలా ఉంటుంది ఆయన మేనేజ్మెంట్. ఇప్పుడు భీమిలిలో గెలిచేందుకు అదే శక్తి యుక్తులను వినియోగిస్తున్నారు గంటా శ్రీనివాసరావు.ప్రస్తుతం భీమిలి నుంచి వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు. అదే సమయంలో భీమిలి సీటును జనసేన ఆశించింది. ఈ నియోజకవర్గంలో జనసేన బలంగా కూడా ఉంది. గత ఎన్నికల్లో 20 వేలకు పైగా ఓట్లను సాధించింది. కూటమి కుదిరిన తర్వాత ఈ సీటు జనసేనకు కేటాయిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ వ్యూహాత్మకంగా గంటా శ్రీనివాసరావు ఈ సీటును దక్కించుకున్నారు. దీంతో టీడీపీ తోపాటు జనసేన శ్రేణులను కొంతవరకు గంటా తనవైపు తిప్పుకున్నారు. అయితే చాలామంది మాత్రం ఆ రెండు పార్టీల్లో అసంతృప్తికి గురయ్యారు. అటువంటివారు వైసిపి వైపు మొగ్గు చూపారు. అదే సమయంలో వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ పై సొంత పార్టీలోనే అసంతృప్తి ఉంది. అటువంటివారు గంటా వైపు వచ్చారు. కానీ తెలుగుదేశం పార్టీలో చేరిన వారి విషయంలో దక్కుతున్న ప్రచార ప్రాధాన్యత.. వైసీపీలో చేరిన వారి విషయంలో మాత్రం దక్కడం లేదు. ఇది వైసీపీకి తీరని లోటే.ప్రస్తుతం జగన్ బస్సు యాత్ర చేపడుతున్నారు. దీంతో ఎక్కడికక్కడే జనసేన, టిడిపి ల నుంచి పెద్ద ఎత్తున నాయకులు చేరుతున్నారు. అందులో భాగంగా భీమిలి నియోజకవర్గం నుంచి జనసేన నియోజకవర్గ స్థాయి నేతలు జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. కానీ ఈ వార్తకు అంత ప్రాధాన్యం దక్కలేదు. కానీ అదే సమయంలో గంటా శ్రీనివాసరావు తన మాస్టర్ బ్రెయిన్ ను ఉపయోగించారు. నియోజకవర్గంలోని ఓ సర్పంచ్ వైసీపీ నుంచి టిడిపిలో చేరగా.. ఒక కథనం క్రియేట్ చేశారు. భీమిలి పర్యటనలో ఉండగా జగన్ కు వలస పోటు అంటూ.. స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, ఆయన సోదరుడు వైసీపీని వీడొద్దు అంటూ బతిమాలుకున్నా.. స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరుతున్నారని పతాక శీర్షికన ఒక కథనం వచ్చింది. అదే సమయంలో నియోజకవర్గస్థాయి జనసేన నేతలు వైసీపీలో చేరినా ఆ వార్తకు ప్రాధాన్యం దక్కలేదు. ఒక విధంగా చెప్పాలంటే గంటా శ్రీనివాసరావు జగన్ కు షాక్ ఇచ్చినట్టే.

# కంచుకోటలో మళ్లీ పాగా వేసేనా

తిరుపతి, ఏప్రిల్ 23 ముక్కంటి సాక్షిగా శ్రీకాళహస్తి రాజకీయం కాక రేపుతోంది. నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు అధికార, విపక్ష పార్టీల అభ్యర్థులు సవాళ్లు, ప్రతిసవాళ్లతో పొలిటికల్ వార్ దుమ్మురేపుతోంది. ఎమ్మెల్యేగా ఐదేళ్ల అనుభవంతో ఒకరు.. ఐదు పర్యాయాలు నియోజకవర్గాన్ని ఏలిన కుటుంబం నుంచి మరొకరు ఈ ఎన్నికల్లో తలపడుతున్నారు. పవిత్ర స్వర్ణముఖి నది తీరాన వెలసిన ముక్కంటి క్షేత్రం శ్రీకాళహస్తి. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తిపై పట్టు కోసం పార్టీలు కుస్తీలు పడుతుంటాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట, తొట్టంబేడు మండలాలు ఉన్నాయి. ఇక్కడ రెడ్లదే రాజ్యం. బీసీ కేటగిరీలోకి వచ్చే పల్లె రెడ్లు అధికంగా ఉంటారు. సముద్ర తీర ప్రాంతానికి దగ్గరగా ఉండే శ్రీకాళహస్తి ప్రాంతంలో పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడుతుంటాయి. వ్యవసాయం ఈ ప్రాంత ప్రజల ప్రధాన వృత్తి. అందుకే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న మిగిలిన నియోజకవర్గాలకన్నా శ్రీకాళహస్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కంచుకోట. గత పది ఎన్నికల్లో ఆరుసార్లు టీడీపీయే విజయం సాధించింది. రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ, ఓ సారి స్వతంత్ర అభ్యర్థి ఇక్కడి నుంచి గెలిచారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీ నేత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తొలిసారి విజయం దక్కించుకున్నారు. ఇక టీడీపీ తరఫున బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. పలుమార్లు మంత్రిగానూ పనిచేసి జిల్లాలో తిరుగులేని నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. 2014 ఎన్నికల్లో ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచిన గోపాలకృష్ణారెడ్డి కొంతకాలం మంత్రిగానూ పనిచేశారు. ఆ తర్వాత అనారోగ్యం కారణంగా ఆయన మరణించడంతో గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి టీడీపీ ఇన్‌చార్జి బాధ్యతలు దక్కించుకున్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి చేతిలో ఓడిన సుధీర్ రెడ్డి ఈ ఎన్నికల్లో మరోసారి తలపడుతున్నారు.గత ఎన్నికల్లో తొలిసారి గెలిచినా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలో బాగా పట్టు పెంచుకున్నారు. కోవిడ్ సమయంలో ఆయన చేసిన సేవలతో ప్రజల్లో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. కరోనా సమయం నుంచి శ్రీకాళహస్తి వాసులను కంటికి రెప్పలా కాపాడానని, ఆ అభిమానంతోనే మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని మధుసూదన్ రెడ్డిలో ధీమా కనిపిస్తోంది.టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. కరోనా సమయంలో ఇతని చేష్టల వల్లే చాలామంది మరణించారని ఆరోపిస్తున్నారు సుధీర్‌రెడ్డి. ఈ ఐదేళ్లు నియోజకవర్గాన్ని దోచేసి చేశారని, ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములు విక్రయించారని, అనేక పరిశ్రమలను బెదిరించి సొమ్ము చేసుకున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు

# బొండా... వయా దుర్గారావు...

విజయవాడ, ఏప్రిల్ 23 జగన్ పై గులకరాయి కేసులో దుర్గారావును ఇరికించాలని చూశారా? తద్వారా బొండా ఉమా పై పట్టు బిగించాలని ప్రయత్నం చేశారా? అంటే ఈ కేసులో అరెస్ట్ అయిన దుర్గారావు అవుననే సమాధానం చెబుతున్నాడు. గత నాలుగు రోజులుగా పోలీస్ కస్టడీలో ఉన్న దుర్గారావు బయటపడ్డాడు. ఈ సందర్భంగా తనకు పోలీసుల నుంచి ఎదురైన పరిణామాలను వివరించాడు. సతీష్ ను భయపెట్టిన పోలీసులు రాయి వేసినట్లు చెప్పించారని.. అలాగే తనను కూడా భయపెట్టాలని చూశారని.. తాను తప్పు చేయకపోవడంతో గట్టిగా నిలబడ్డానని.. దీంతో ఏం చేయలేక పోలీసులు ఖాళీ పేపర్లపై సంతకాలు చేయించి విడిచి పెట్టారని దుర్గారావు చెబుతున్నాడు. దీంతో ఇది ఒక వైరల్ అంశంగా మారిపోయింది.కొద్దిరోజుల కిందట విజయవాడ బస్సు యాత్రలో ఉన్న జగన్ పై గులకరాయి దాడి జరిగిన సంగతి తెలిసిందే. సింగ్ నగర్ పాఠశాల సమీపంలో దూసుకొచ్చిన ఒక రాయి జగన్ ను గీసుకుంటూ వెళ్లి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రావుకు తగిలింది. అప్పటినుంచి రచ్చ నడుస్తూనే ఉంది. ముందుగా ఈ ఘటనను బాధ్యుడును చేస్తూసతీష్ అనే మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. అటు తరువాత ఆ కుర్రాడితో బొండా ఉమా అనుచరుడు, టిడిపి నేత వేముల దుర్గారావు చేయించాడని అనుమానిస్తూ అరెస్టు చేశారు.దీంతో బొండా ఉమా అరెస్ట్ తప్పదని ప్రచారం జరిగింది. అయితే అరెస్టు చేసిన నాలుగు రోజుల అనంతరం.. దుర్గారావును పోలీసులు వదిలేశారు. అయితే ఇదంతా ఒక పద్ధతి ప్రకారం జరిగిందని దుర్గారావు ఇప్పుడు చెబుతున్నాడు.నాలుగు రోజుల కిందట పోలీసులు దుర్గారావు అరెస్టు చేశారు. వన్ టౌన్ లోని సిసిఎస్ కు తరలించారు. రోడ్ షో లో ఉన్న జగన్ పై రాయి ఎందుకు వేసావ్ అని తొలుత ప్రశ్నించారు. తరువాత ఎందుకు రాయి వేయించావంటూ గట్టిగానే అడిగారు తనకు సంబంధం ఉన్నట్లు రుజువులు చూపాలని గట్టిగానే తాను అడిగినట్లు దుర్గారావు చెబుతున్నాడు. దీనిపై పోలీస్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరింపు ధోరణితో మాట్లాడార ని.. పదేపదే బొండా ఉమా పేరును ప్రస్తావించారని దుర్గారావు చెబుతున్నాడు. బొండా ఉమా నీ వెనుక ఉండడంతో నువ్వే చేయించావట కదా అని పోలీసు ఉన్నతాధికారులు ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశాడు. నేను చేయనప్పుడు ఆయన నా వెనుక ఎందుకు ఉంటారని గట్టిగా సమాధానం ఇచ్చినట్లు కూడా చెప్పుకొస్తున్నాడు. అయితే చివరిగా దుర్గారావు తో ఖాళీ పేపర్లపై సంతకాలు తీసుకోవడంతో ఆందోళన చెందుతున్నాడు. అయితే దుర్గారావు అరెస్టు తర్వాత బొండా ఉమాను అదుపులోకి తీసుకుంటారని ప్రచారం జరిగింది. కానీ అటువంటిదేమీ జరగకుండానే దుర్గారావును విడిచిపెట్టడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం..

## బుట్టా రేణుకకు నీరాజనాలు పలుకుతున్న వార్డు ప్రజలు..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 23 విభారె న్యూస్..మంగళవారం రోజు 32 వ వార్డ్ లో లక్ష్మీపేట మాల కొండయ్య హాస్పిటల్ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక, కోడలు బుట్టా సాహితి వార్డ్ కౌన్సిలర్ యు.పద్మ (కోటకొండ నరసింహులు)పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక విన్నవించారు. వ్యాపారులు, వృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకు అందించారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకో వాలని పిలుపునిచ్చారు.గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే అందేవని, ఇప్పుడు జగనన్న పాల నలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు, ఎంపీ అభ్యర్థి అయిన బివై రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించాలని అభ్యర్థించారు.ఈ ప్రచారంలో 32 వ వార్డ్ నాయకులు యు వీరేష్ యు. విజయ్ కుమార్, యు. నరసింహులు,భక్తార్,అల్వాల భాష,యు. రమేష్ బి. లక్ష్మీనారాయణ, వీరేష్, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంపమ్మ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీమతి బుట్టా రేణుక..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 23 విభారె న్యూస్..మంగళవారం పట్టణంలోని 2 వ వార్డ్ కౌన్సిలర్ అంపమ్మ భర్త నాగేంద్ర అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక పరామర్శించారు.ఈ కార్యక్రమంలోరాష్ట్రశాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచని వెంకటేష్,పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన టౌన్ బ్యాంక్ చైర్మన్, సిబ్బంది..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 23 విభారె న్యూస్..మంగళవారం రోజు పట్టణంలోని తేరు బజార్ నందు టౌన్ బ్యాంక్ అసిస్టెంట్ కార్యదర్శి కళావతి నూతన గృహ ప్రవేశానికి టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్, టౌన్ బ్యాంకు సీఈవో బాల గంగాధర్, బ్యాంకు డైరెక్టర్లు సయ్యద్ చాంద్,వడ్డే రంగన్న,రజాక్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొని కళావతికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బి.వి నాయకత్వానికి జై కొట్టిన మల్కాపురం గ్రామ వైసిపి నాయకులు..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 23 విభారె న్యూస్..ఎమ్మిగనూరు మండలం మల్కాపురం గ్రామానికి చెందిన వాల్మీకి వీరేంద్ర, హరిజన ఆంథోనీతో సుమారు 50మంది ఎస్సీ, బి.సి వైసిపి నాయకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బి.వి జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు..

## నేటి నుండి వేసవి సెలవులు..

**- వేసవి సెలవుల్లో మీ పిల్లలు జర జాగ్రత్త..**

**- సి ఆర్ పి ఎఫ్ కన్వీనర్ డాక్టర్ ఈ లింగన్న..**

ఎమ్మిగనూరు విభారె న్యూస్ ఏప్రిల్ 23.ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు నేటి నుంచి వేసవ సెలవులు ప్రకటించడం జరిగిందని సిఆర్పిఎఫ్ కన్వీనర్ డాక్టర్ లింగన్న పత్రికా ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ కన్వీనర్ మాట్లాడుతూ వేసవి సెలవులు 24 4 2024 నుండి 12 6 2024 వరకు సెలవులు ప్రభుత్వం ప్రకటించిందని అందుకు అనుగుణంగా వేసవి సెలవుల్లో మీ పిల్లలను మీరు అనుక్షణం దగ్గర ఉండి చూసుకుంటూ గమనిస్తూ ఉండాలని మీ పిల్లలను చెరువులకి బావులకి వెళ్లకుండా తల్లిదండ్రులైన మీరే మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకొనే బాధ్యత మీ పైన ఉందని సిఆర్పిఎఫ్ కన్వీనర్ లింగన్న ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా మీ పిల్లలకు చేతికి మొబైల్ ఇచ్చి చెడు వ్యసనాలకు పాల్పడకుండా చూడాలని కన్వీనర్ తల్లిదండ్రులకు ఆదేశించారు అనంతరం మీ పిల్లలకు మీరే బాధ్యత వహించి సెలవుల్లో జర జాగ్రత్త ఉండేటట్లు చూసే బాధ్యత తల్లిదండ్రులైన మీదే అని కన్వీనర్ అన్నారు..



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్.

**- భద్రత ఏర్పాట్లు పై పోలీసు అధికారులకు పలు సూచనలు , సలహాలు చేసిన జిల్లా ఎస్పీ**

**- ప్రశాంత ఎన్నికలే లక్ష్యం.**



కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 విభారె న్యూస్..ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు.ఇందులో భాగంగా సి. బెలగళ్ పోలీసుస్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైనా పోలకల్ గ్రామం,గొల్లల దొడ్డి గ్రామాలను సందర్శించి జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఐపియస్ పరిశీలించారు.అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు.రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు.పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అక్కడి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.మే13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి,సి. బెలగళ్ పోలీసుస్టేషన్ ఎస్సై తిమ్మా రెడ్డి ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరుగొడ్ల హుస్సేన్ భాష నామినేషన్

**పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**100 రోజుల్లోనే తొమ్మిది గారెంటీల అమలు**



నామినేషన్ వేసేందుకు వస్తున్న బరుగొడ్ల హుస్సేన్ భాష



నామినేషన్‌పత్రాలనుఆర్వోకు అందజేస్తున్న బరుగొడ్ల హుస్సేన్ భాష

ఆళ్ళగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 23 విభారె న్యూస్ :- రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా 9 హామీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెగొడ్ల హుస్సేన్ భాష అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం హుస్సేన్ భాష నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ నారెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్, చాకలి పుల్లయ్య తదితరులు వెంటరాగా కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకుల ఆనందోత్సాహాల మధ్య తహసిల్దార్ కార్యాలయం చేరుకొని నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మల్లికార్జున అందజేశారు.నామినేషన్ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ జనసందోహం మధ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హుస్సేన్ బాషా నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు.అనంతరంకాంగ్రెస్ పార్టీ నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ దేశంలో గాని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా నియంత పాలన సాగుతుందన్నారు.నియంత పాలన అరికట్టేందుకు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ తొమ్మిది గ్యారెంటీలను వందరోజులలో అమలు చేస్తామన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే కేంద్రంలో ఐదు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు.అందులో భాగంగా మహిళ మహాలక్ష్మి పథకం, రైతు నేస్తం పథకం, యువ వికాసం పథకం, రైతు న్యాయం పథకం, ఉచిత విద్య, ప్రత్యేక హోదా,ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్ళు ,కాంగ్రెస్ చేయూత తదితర పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో స్టేట్ మైనారిటీ సెక్రటరీ శంసుల్ హాక్ , ఆళ్లగడ్డ టౌన్ అధ్యక్షులు చాంద్ బాషా, ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు పాశం వెంకట నరసింహుడు, పీసీసీ డెలిగేట్ చాకలి పుల్లయ్య,డీసీసీ కార్యదర్శి వై.సంజీవ కుమార్,సిరివెళ్ల మండలం అధ్యక్షులు పసుపులేటి లక్ష్మి నరసింహుడు,రుద్రవరం మండలం అధ్యక్షులు శ్రీనివాసులు, ఉయ్యాలవాడ మండలం అధ్యక్షులు దస్తగిరి,మహబూబ్ బాష, నజీర్ బాష, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కర్నూలు కు చెందిన వివాహిత విజయ అనుమానాస్పదంగా మృతి




కర్నూలు నగరంలో నివాసం ఉంటున్న విజయ తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుంది. నంద్యాల జిల్లా బేతంచర్ల మండలంఆర్.కొత్తపల్లి గ్రామానికి చెందిన నారాయణ, లక్ష్మీ దేవి దంపతుల కుమార్తె విజయ ను వెల్దుర్తి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన రమేష్ కు రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. రమేష్ మరో మహిళతో అక్రమసంబం కలిగి ఉన్నందున భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవని మృతిరాలి కుటుంబ సభ్యులు తెలిపారు. తన కుమార్తె ను భర్త రమేష్, అత్తమామలు హత్య చేశారని మృతిరాలి తల్లిదండ్రులు ఆరోపించారు.కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు.బైట్. నారాయణ. తండ్రి.లక్ష్మీ దేవి. తల్లి.

# నంద్యాలకు నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 23- వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకునినంద్యాలపట్టణానికి నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నా మని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్టేట్ ఇంజనీరింగ్ ఛీఫ్ ఆనందరావు ఎస్ ఈ. శ్రీనాథ్ రెడ్డి. చంద్రమోహన్. మున్సిపల్ అధి కారులతో కలిసి వెలుగోడు రిజర్వాయర్ వద్ద అమృత హస్తం పథకం కింద పనులను పరిశీలించారు . వారు మాట్లాడుతూ ఒక మోటర్ ద్వారా నీటిని పైప్ లైన్ ద్వారా సరఫరా చేసేందుకు ట్రైల్ రన్ త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. వెలుగోడు రిజర్వాయర్ నుంచి పట్టణానికి పైప్ లైన్ ద్వారా నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం డంప్ యార్డునుకంపోస్ట్ యార్డ్లోని సీవేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ మరియు ఘన వ్యర్థాల నిర్వహణ పథకం కింద చేపట్టిన వ్యర్థాల పునరుద్ధరణ పనులను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈలు జయబారత్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి. మదు కుమార్. తదితరులు ఉన్నారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190